# నాసదీయ సూక్తము

మొదటి ప్రచురణ

శ్రీరామకృష్ణ తపోవనము

పోస్టు-రామసింగవరము 534 450

వయా-గోపన్నపాలెం

ఏలూరు తాలూకా ప. గో. జిల్లా

శ్రీ కృష్ణ విగ్రహ ప్రతిష్ఠా సమయమున

23-2-89

[illegible] గణపతిశాస్త్రి

# నాసదీయ సూక్తము

పరమేష్ఠినామ ప్రజాపతిః ఋషిః

త్రిష్టుప్-ఛందః పరమాత్మా-దేవతా

1

నాసదాసీత్ నో సదాసీత్
తదానీం నాసీద్రజో
నో వ్యోమా పరోయత్
కిమావరీవః కుహకస్యశర్మన్
అంభః కిమాసీద్గహనం గభీరమ్
నమృత్యురాసీద మృతమ్

2

న తర్హి న రాత్ర్యా అహ్న ఆసీత్ ప్రకేతః
ఆనీదవాతం స్వధయా తదేకమ్
తస్మాద్ధాన్యన్న పరః కించనాస
తమ ఆసీత్ తమసా గూళ్హ మగ్రేఽప్రకేతమ్

3

సలిలం సర్వమా ఇదమ్
తుచ్ఛ్యేనాభ్యపిహితం యదాసీత్
తపసస్తన్మహినా జాయతైకమ్

4

కామస్తదగ్రే సర్వ మవర్తతాధి మనసో
రేతః ప్రథమం యదాసీత్
సతో బంధుమసతి నిరవిందన్
హృది ప్రతీష్యా కవయో మనీషా

# కృతిపతి



1. అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్॥
( భగ — అధ్యా - 9 శ్లో. 22. )
2. యో మాం పశ్యతి సర్వత్ర సర్వంచ మయి పశ్యతి।
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి॥
( భగ — అధ్యా. 6. శ్లో. 30. )

# నాసదీయ సూక్తము

పరమేష్ఠి నామప్రజాపతిః ఋషిః —
త్రిష్టుప్-ఛందః, పరమాత్మా-దేవతా

1

నాస'దాసీత్

ఈ ప్రపంచమునకు మూల కారణము అసత్తు (లేని పదార్థము) కాదు. మొదట అసత్తు లేదు.

నోసదా'సీత్

ఈ ప్రపంచమునకు మూల కారణము సత్ (ఉన్న పదార్థము) కూడ కాదు. మొదట సత్తు కూడ లేదు.

తదానీం నాసీద్రజో

అపుడు రజస్సు లోకములును లేవు.

నోవ్యోమా పరోయత్

మొదట పైని ఏది ఉన్నదో ఆ అంతరిక్షము కూడ లేదు. పైని స్వర్గాదులును లేవు.

కి మావరీవః

అంతట ఆవరించియున్న పంచభూతములును లేవు. అవి ఏవి,

కుహ, కస్య శర్మన్

ఓ శర్మా ఎక్కడ దేనికి ఆవరణమున్నది?

అంభః కిమాసీత్ గహనం గభీరం

ప్రవేశింపరాని గంభీరమైన జలముగాని ఏమి యున్నదా? అదియు లేదు.

## నాసదీయ సూక్తము

పరమేష్ఠి నామ ప్రజాపతిః ఋషిః —

త్రిష్టుప్-ఛందః, పరమాత్మా-దేవతా

1

నాసదాసీత్

ఈ ప్రపంచమునకు మూల కారణము అసత్తు (లేని పదార్థము) కాదు. మొదట అసత్తు లేదు.

నోసదాసీత్

ఈ ప్రపంచమునకు మూల కారణము సత్ (ఉన్న పదార్థము) కూడ కాదు. మొదట సత్తు కూడ లేదు.

తదానీం నాసీద్రజో

అపుడు రజస్సు లోకములును లేవు.

నోవ్యోమా పరోయత్

మొదట పైని ఏది ఉన్నదో ఆ అంతరిక్షము కూడ లేదు. పైని స్వర్గాదులును లేవు.

కిమావరీవః

అంతట ఆవరించియున్న పంచభూతములును లేవు. అవి ఏవి,

కుహ కస్య శర్మన్ —

ఓ శర్మా ఎక్కడ దేనికి ఆవరణమున్నది?

అంభః కిమాసీత్ గహనం గభీరం

ప్రవేశింపరాని గంభీరమైన జలముగాని ఏమి యున్నదా? అదియు లేదు.

న మృత్యు రాసీ దమృతం

మృత్యు దేవతయు లేదు. మృత్యువులేని అమృత పదార్థమును లేదు.

2

న రాత్ర్యా అహ్న ఆసీత్ ప్రకేతః

అయితే మరి రాత్రియు పవలును ఉన్నవా అంటే అవియును లేవు. ప్రజ్ఞానమును లేదు.

ఆనీ దవాతం స్వధయా తదేకమ్

తస్మాద్ధాన్యన్నపరః కించనాస

ప్రాణమన్నదియు వాతము (గాలియు) లేవు. మాయచేత ఏ విభాగము లేక ఒకటిగానె అది యున్నది. మాయతోఁ గూడిన బ్రహ్మముకంటె ఇంకొకటి ఏదియును లేదు.

3

తమ ఆసీత్

చీకటి మాత్రమె ఉండెను.

తమసాగూళ్హ మగ్రేఽప్రకేతం

చీకటిచే మొదట గూఢమైయున్నది ఏదో తెలియుబడకయున్నది.

సలిలం సర్వ మా ఇదమ్

అంతటను నిండియున్నయిదంతయు నీరే.

తుచ్ఛ్యేనాభ్వపిహితం యదాసీత్

ఏదైనను ఉన్నదనుకొన్నచో అది తుచ్ఛ పదార్థముచే శూన్యముచే గప్పబడి యున్నది.

తపస స్తన్మహినా జాయతై కమ్

తపస్సుయొక్క అనగా సృజింపవలెనను ఆలోచన యొక్క మహిమచే ఒకటిగా నైనది.

కామ స్తదగ్రే సమవర్తతాధి మనసో

సృష్టికి పూర్వము పరమేశ్వరుని మనస్సునందు సృజింపవలెనను కోరిక కలిగినది.

రేతః ప్రథమం యదాసీత్

ఆదియందు ప్రపంచమునకు బీజమైనది (కర్మ) ఉండెను. "సోఽకామయత బహు స్యాం ప్రజాయే యేతి స తపోఽతప్యత. ఆ ప్రజాపతి నేను ఎక్కువగా అవుదును సృజింతును అని అతడు తపస్సును అనగా ఆలోచన చేసెను. సతప స్తప్త్వా ఇదం సర్వమసృజత యదిదం కించ. (తై. అ 6-6) అతడట్లు ఆలోచించి ఏదైతే ఇది యున్నదో అదంతయు సృజించెను.

సతో బంధుః అసతి నిరవిందన్

హృది ప్రతీష్యా కవయో మనీషా

సత్త్వముగా పైకి కనిపించుచున్నట్టియు జగత్తును బంధించుటకు కారణమైన దానిని - క్రాంత దర్శనులగు కవులు బుద్ధితో హృదయమునందు ఆలోచించి సత్తుకంటె విలక్షణమైన పైకి స్ఫుటముగా కనిపింపని కారణమందు-నిష్కర్ష చేసి పొందిరి.

5

తిరశ్చీనో వితతో రశ్మి రేషామ్

అధః స్విదాసీ దుపరి స్విదాసీత్

నాసదీయ సూక్తము

ఆకాశాది భూత జాలములను సృజించదలచిన ఆలోచన అనెడి సూర్యరశ్మి అడ్డముగానో క్రిందో పైనో ఉండెను.

రేతోధా ఆస న్మహిమాన ఆసన్
స్వధా అవస్తా ప్రయతిః పరస్తాత్

బీజమును ధరించు కొన్ని గొప్ప ఆకాశాదులు మహిమ కల వయ్యెను. పిదప అన్నము దానిని దిన ప్రయత్నించు భోక్తయు అయ్యెను.

6

కోఅద్ధా వేద క ఇహ ప్రవోచత్
కుత ఆజాతా కుత ఇయం విసృష్టిః

ఎవడు సరిగా పరమార్థమును ఎఱుగును. ఇక్కడ ఎవడు దీనిని చెప్పును. ఇది ఎందువల్ల అయ్యెనో ఎందువల్ల ఈ సృష్టి వివిధముగ అయ్యెనో.

అర్వాగ్దేవా అస్య విసర్జనే నాథా
కో వేద యత ఆబభూవ.

దేవులు ఈ వివిధ సృష్టికి తర్వాత పుట్టిరా? ముందు పుట్టిరా? మరి యిట్లయినపుడు ఇదంతయు మరి ఎందువల్ల పుట్టెనో ఎవడెఱుంగును?

7

ఇయం విసృష్టిర్యత ఆబభూవ
యది వా దధే యది వాన

ఈ వివిధమైన సృష్టి అంతయు ఎందువల్లనైతే అయ్యెనో లేక

మరి ఎందువల్ల ఇట్లు ధరించియున్నదో లేక ధరింపకయున్నదో? ఈశ్వరుడే ధరించియుండును ఇంకెవడిట్లు ధరించును. బ్రహ్మమే ముఖ్య కారణము.

యోఽస్య అధ్యక్షః పరమే వ్యోమన్
సో అంగ వేద యదివా న వేద

ఎవడైతే ఈ సృష్టికి అధ్యక్షుడై సత్యరూప పరమాకాశమందుండెనో అట్టి పరమాత్మ నెవడెఱుగునయ్యా! లేక ఎవడును ఎఱుగడేమో!

ఓం శాంతిః శాంతిః శాంతిః